

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 37 | గురువారం 14, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


# "అధికారి" దూకుడు

- బంగ్లాదేశ్ సరిహద్దు ఫెన్సింగ్‌కు వేగం
- అక్రమ చొరబాట్లపై "అస్సాం మోడల్" సంకేతాలు
- పరిపాలనా వ్యవస్థలో భారీ మార్పుల ప్రారంభం
- కోల్, క్యాటిల్ స్మగ్లింగ్ కేసులపై మళ్లీ ఫోకస్
- యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్లపై ప్రత్యేక దృష్టి



ఏపీ బ్యూరో (ప్రజాసీమ)

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సువేందు అధికారి తొలి రోజుల నుంచే వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ వ్యవస్థపై దాడి మొదలుపెట్టారనే చర్చ దేశవ్యాప్తంగా సాగుతోంది. ముఖ్యంగా బంగ్లాదేశ్ సరిహద్దు భద్రత, అక్రమ చొరబాట్లు, స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు, పరిపాలనా మార్పులు, పెండింగ్ అవినీతి కేసులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇప్పుడు దేశ రాజకీయాల్లో కూడా హాట్ టాపిక్‌గా మారాయి. వీటిని రాజకీయ విశ్లేషకులు సాధారణ అధికార మార్పుగా చూడటం లేదు. సరిహద్దు నియంత్రణ, అక్రమ వలసలు, స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు, రాజకీయ – అధికార సంబంధాలు, అవినీతి కేసులు... ఇవన్నీ ఒకేసారి టచ్ చేయడం వల్ల "సిస్టమ్ రీసెట్" అనే పదం వినిపిస్తోంది.

**సరిహద్దుపై తొలి యుద్ధం**

కొత్త ప్రభుత్వం భారత్ – బంగ్లాదేశ్ సరిహద్దు భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చింది. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫెన్సింగ్ పనులకు అవసరమైన భూముల బదిలీ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. ఇప్పటికీ వందల కిలోమీటర్ల మేర బోర్డరుకు కంచె లేకపోవడం వల్ల అక్రమ చొరబాట్లు, పశువుల అక్రమ రవాణా, బొగ్గు స్మగ్లింగ్ కొనసాగుతున్నాయనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. ఇప్పుడు ఆ మార్గాలను పూర్తిగా మూసివేయాలనే దిశగా చర్యలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఇటీవల బీఎస్ఎఫ్ కాల్పుల్లో ఇద్దరు చొరబాటుదారులు మృతి చెందిన ఘటన కూడా సరిహద్దు భద్రత అంశాన్ని మరింత హైలైట్ చేసింది. హెచ్చరికలను పట్టించుకోకుండా భారత భూభాగంలోకి రావడానికి ప్రయత్నించడంతో కాల్పులు జరిగాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై బంగ్లాదేశ్ వర్గాల నుంచి కూడా స్పందనలు రావడం పరిస్థితి తీవ్రతను చూపిస్తోంది.

**అక్రమ చొరబాట్లను జాతీయ భద్రత కింద చూస్తాం**

అక్రమ వలసల విషయంలో అస్సాంలో అమలు చేసిన కఠిన విధానాలను బెంగాల్‌లో కూడా పరిశీలిస్తామని సువేందు అధికారి వ్యాఖ్యానించడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. అక్రమ చొరబాట్లను కేవలం రాష్ట్ర సమస్యగా కాకుండా జాతీయ భద్రత అంశంగా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో "పుష్ బ్యాక్ మోడల్" అనే పదం కూడా వినిపిస్తోంది. అక్రమంగా దేశంలోకి వచ్చిన వారిని గుర్తించి తిరిగి సరిహద్దు దాటించే విధానంపై కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయం పెరగొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

**అధికార యంత్రాంగంలో భారీ కదలికలు**

2లో

# గల్లీ నుంచి ఢిల్లీ దాకా!




- ఏపీ పంచాయతీరాజ్ వ్యవస్థకు జాతీయ స్థాయిలో పెరుగుతున్న గుర్తింపు
- శుభ్రత, సుపరిపాలన, మహిళా భాగస్వామ్యం, పర్యావరణ చర్యల్లో ఏపీ గ్రామాలకు ప్రత్యేక గుర్తింపు
- నీటి వనరుల పునరుద్ధరణపైనా దృష్టి సారించాలంటున్న నిపుణులు

ఏపీ బ్యూరో(ప్రజా సీమ) :ఒకప్పుడు పంచాయతీ కార్యాలయం అంటే పెద్దగా పని లేని భవనం, పల్లె అభివృద్ధి అంటే ఎన్నికల ముందు రెండు పనులు చేసి వెళ్లిపోవడం అనే భావన ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారుతోంది. గల్లీ స్థాయిలో మొదలైన మార్పు ఇప్పుడు ఢిల్లీ దాకా వినిపిస్తోంది. ఒకప్పుడు నిధుల కోసం ఎదురు చూసిన గ్రామాలు ఇప్పుడు జాతీయ అవార్డులు గెలుస్తున్నాయి. కేంద్ర బృందాలు గ్రామాలకు వచ్చి పనితీరును పరిశీలిస్తున్నాయి. ఫలితంగా ఏపీ పంచాయతీరాజ్ వ్యవస్థ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు వస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతిలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ ఇప్పుడు రాజకీయంగా కూడా కీలకంగా మారింది. ఎందుకంటే ఈ శాఖ ఫలితాలు నేరుగా ప్రజల జీవితాల్లో కనిపిస్తున్నాయి. గ్రామంలో శుభ్రత కనిపిస్తోంది. పనులు కనిపిస్తున్నాయి. మార్పు కనిపిస్తోంది.

**గ్రామసభలదే ప్రధాన పాత్ర**

ఈ మార్పులో అసలు బలం గ్రామసభలే. ఒకప్పుడు నామమాత్రంగా జరిగే గ్రామసభలు ఇప్పుడు గ్రామ భవిష్యత్తుపై చర్చా వేదికలుగా మారుతున్నాయి. ఎక్కడ రోడ్డు వేయాలి, ఎక్కడ తాగునీటి సమస్య ఉంది, డ్రైనేజ్ ఎలా సరిచేయాలి, చెత్త నిర్వహణ ఎలా ఉండాలి వంటి అంశాలు ఇప్పుడు గ్రామస్థాయిలోనే మాట్లాడుతున్నారు. ఇది చిన్న మార్పు కాదు. ప్రజాస్వామ్యం అసలు బలం గ్రామస్థాయిలోనే ఉంటుందని ఈ వ్యవస్థ మళ్లీ గుర్తు చేస్తోంది.

**ఢిల్లీ దృష్టిని ఆకర్షించిన పల్లెలు**

దేశంలో ప్రతి రాష్ట్రానికీ పంచాయతీలున్నాయి. కానీ ప్రతి రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందదు. గ్రామాలను "పనిచేసే యూనిట్"గా మార్చిన విధానమే ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టింది. గ్రామాల్లో శుభ్రత ఎలా ఉంది, అందులో మహిళల భాగస్వామ్యం ఎంత, పచ్చదనం ఎంత పెరిగింది... పర్యావరణ పరిరక్షణ ఎలా జరుగుతోంది వంటి అంశాలను ఇప్పుడు పద్ధతిగా పర్యవేక్షిస్తున్నారు. దీంతో క్లైమేట్ యాక్షన్, మహిళా స్నేహ పంచాయతీ, సుపరిపాలన, స్వయం సమృద్ధి వంటి విభాగాల్లో జాతీయ గుర్తింపులు రావడం ప్రారంభమైంది. ఇవి కేవలం ట్రోఫీలు కాదు. "పల్లె బలపడితేనే దేశం బలపడుతుంది" అంటూ ఢిల్లీ నుంచి వచ్చిన ఒక సందేశం. ఈ విజయాల వెనుక ఒక పెద్ద వ్యవస్థ పనిచేస్తోంది. గ్రామ సచివాలయ ఉద్యోగి నుంచి జిల్లా అధికారుల వరకు, మహిళా సంఘాల నుంచి సర్పంచ్‌ల వరకు వ్యవస్థ ఒక చక్రంలా కదులుతోంది. చాలా గ్రామాల్లో ఇప్పుడు శుభ్రత ఒక అలవాటుగా మారుతోంది. చెత్తను సమస్యగా కాకుండా వనరుగా చూడాలన్న ఆలోచన పెరుగుతోంది. మొక్కల పెంపకం బాధ్యతగా మారుతోంది. పల్లె ఇప్పుడు కేవలం ప్రభుత్వంపై ఆధారపడే స్థితి నుంచి తనను తాను మార్చుకునే దిశగా అడుగులు వేస్తోంది.

**నీటి వనరులపైనా ఇదే దూకుడు అవసరం**

పంచాయతీరాజ్ వ్యవస్థ ఇప్పటికే శుభ్రత, సుపరిపాలన, పర్యావరణ చర్యల్లో గుర్తింపు తెచ్చుకుంది. కానీ రాబోయే కాలంలో అసలు పెద్ద సవాలు నీటి సమస్యేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా గ్రామాల్లో చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. కాలువలు పూడిపోతున్నాయి. భూగర్భజలాలు

2లో

నేటిపత్రిక ప్రజాసీమ జాతీయ తెలుగుదినపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819


# ప్రధాని మోడీ వ్యాఖ్యలు స్వర్ణకారులు ఉపాధిపై ప్రభావం

**- స్వర్ణకారుల జీవనోపాధికి ప్రత్యామ్నాయం చూపాలి**

**- స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి**





మదనపల్లె (ప్రజా సీమ) : భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏడాదిపాటు బంగారు కొనొద్దని ప్రజలకు ఇచ్చిన పిలుపుపై అఖిల భారత స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శి మరియు విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని వ్యాఖ్యలు స్వర్ణకారుల జీవనోపాధిపై ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు.స్వర్ణకారుల ఉపాధికి నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూపించి తదనంతరం బంగారం కొనవద్దని ప్రధాని పిలువునిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు.తరతరాలుగా స్వర్ణకార వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న లక్షలాది కుటుంబాలు భారత ప్రధాని పిలుపుతో సంక్షోభంలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనికితోడు బంగారు దిగుమతులపై 6 నుండి 15 శాతం కేంద్ర ప్రభుత్వం సుంఖం విధించడంపైన స్వర్ణకారుల పరిస్థితి గోరుచుట్టుపై రోకటిపోటు అన్న చందంగా మారిందని పేర్కొన్నారు.బంగారు వినియోగదారులు కొనుగోళ్ల

పైన ఆసక్తి తగ్గించుకోవాలనే ప్రధాని పిలుపు మార్కెట్ పరిస్థితులను తీవ్ర ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిణామాలపై స్వర్ణకారులు ఆందోళన బాటపట్టేందుకు సిద్ధమవుతున్నారన్నారు.ఏడాది పొడవునా ప్రజలు బంగారం కొనవద్దని కోరడం వల్ల ప్రత్యక్షంగా స్వర్ణకారుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని సంఘం ఆందోళన చెందుతోందని

దేశ జనాభాలో సుమారు 1.5 శాతం మంది ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.బంగారం కొనుగొళ్ళు తగ్గితే ఈ వర్గం భారీగా ఉపాధి కోల్పోయే ప్రమాదం లేకపోలేదన్నారు.ఒకవేళ వృత్తి దెబ్బతింటే,వారికి ప్రభుత్వం చూపే ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు ఏమిటని భాస్కరాచారి ప్రశ్నించారు.స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు అఖిల భారత స్వర్ణకార సంఘం సిద్ధమవుతోందని,?చేతివృత్తి దారులకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు లేదా సబ్సిడీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ కంపెనీల పోటీని తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న చిన్న తరహా స్వర్ణ కారులకు రక్షణ కల్పించాలని కోరారు.?నగలు తయారీ దారులకు సరసమైన ధరకే ముడి బంగారం లభించేలా చూడాలని,బంగారం కేవలం అలంకార వస్తువు మాత్రమే కాదు,లక్షలాది కుటుంబాలకు అది జీవనాధారమన్నారు.బంగారు కొనుగోళ్లు నిలిచిపోతే అది కేవలం మార్కెట్ మందగమనానికే పరిమితం కాకుండా,ఒక సంప్రదాయ వృత్తి అంతరించిపోయేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.స్వర్ణకారుల నైపుణ్యం దేశ సంస్కృతిలో ఒక భాగం.వారిని విస్మరించడం అంటే ఒక కళను చంపేయడమేనని డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు.భారత ప్రధాని పిలుపుతో స్వర్ణకారులు ఉపాధికి చావుదెబ్బ తగిలిందని,దీనివల్ల 70 శాతం మంది ఉపాధికి గండిపడి రోడ్డును పడే పరిస్థితి ఎదుర్కొనాల్సి వచ్చిందన్నారు.ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.62 లక్షలు,దేశవ్యాప్తంగా 40 లక్షలు మంది కేవలం స్వర్ణకార వృత్తిదారులు మాత్రమే ఉండగా,అన్నికులాల వారితో కలిపి రెండు కోట్ల మంది వరకు ఈ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు.కావున ఈ పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని వృత్తి భద్రతకు భరోసా కల్పించాలని కోరారు.

# కమ్యూనికేషన్,నైపుణ్యాలపై మిట్స్ వర్శిటీలో అతిథి ఉపన్యాసం

**- హాజరైన టోస్ట్‌మాస్టర్స్ సంస్థ డైరెక్టర్ విక్రమ్ చంద్ర**





కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బుధవారం ఇంగ్లీష్ అండ్ ఫారెన్ ల్యాంగ్వేజస్ విభాగం వారు మిట్స్ ఇండస్ట్రీ రిలేషన్స్ వారి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం టోస్ట్ మాస్టర్స్ ద్వారా కమ్యూనికేషన్ మరియు నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టోస్ట్‌మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ,ఆంధ్ర మరియు తెలంగాణ డివిజన్ డైరెక్టర్ విక్రమ్ చంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవిత ప్రయాణంలో వ్యక్తిత్వ వికాసానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని,టోస్ట్‌మాస్టర్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రజల ముందుకు ధైర్యంగా మాట్లాడే నైపుణ్యం,సమర్థవంతమైన కమ్యూనికేషన్ సామర్థ్యం మరియు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే క్లబ్ సమావేశాలు విద్యార్థులకు సురక్షితమైన మరియు ప్రోత్సాహక వాతావరణాన్ని కల్పిస్తూ వారి ప్రతిభను మెరుగుపరుచుకునే అవకాశాన్ని అందిస్తున్నాయన్నారు. టోస్ట్‌మాస్టర్స్ విద్యా కార్యక్రమం సంభాషణ మరియు నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించబడిన అభ్యాస ప్రయాణమని,వివిధ పాత్‌వేస్ ద్వారా విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని వివరించారు.అలాగే స్పీచ్‌క్రాఫ్ట్ వంటి ప్రసంగ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రజల ముందుకు మాట్లాడే భయం తొలగి,ఆత్మవిశ్వాసం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు.ప్రస్తుతం పరిశ్రమలు మరియు ప్రముఖ కంపెనీలు సాంకేతిక పరిజ్ఞానంతోపాటు కమ్యూనికేషన్,టీమ్‌వర్క్,లీడర్‌షిప్ మరియు ప్రజెంటేషన్ నైపుణ్యాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని,టోస్ట్‌మాస్టర్స్ శిక్షణ ద్వారా విద్యార్థులు మెరుగైన ఉద్యోగ అవకాశాలను సులభంగా పొందగలరని పేర్కొన్నారు. ముఖ్యంగా క్యాంపస్ ఇంటర్వ్యూలు,గ్రూప్ డిస్కషన్స్,సెమినార్లు మరియు కార్పొరేట్ సమావేశాల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొనే సామర్థ్యం పెరిగి,విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్, విభాగాధిపతి డాక్టర్ సుధాకర్ బీదం,అసిస్టెంట్ డైరెక్టర్ – ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎమ్.బాలాజీ,కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రీగణేష్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చైతన్య సేవా సంస్థకి డైనింగ్ టేబుల్స్ వితరణ

**- దాతకి కృతజ్ఞతలు తెలిపిన జనరల్ సెక్రటరీ కవితా రాణి**




మదనపల్లె (ప్రజా సీమ) : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆనంద వృద్ధాశ్రమంలోని అవ్వ,తాతల భోజనం చేసే నిమిత్తం చౌడేపల్లి ఎంపీడీవో లీలా మాధవి వారి తల్లి శాంత కుమారి పేరు మీద బుధవారం రూ.10 వేలు విలువ చేసే ఐదు భోజనం టేబుళ్లను వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ ఎంపీడీవో లీలా మాధవి గత కొన్ని సంవత్సరాలుగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు వివిధ రకాలుగా నిత్యావసర వస్తువులు అందిస్తూ తనవంతు సహకారం అందిస్తున్నారన్నారు.ప్రస్తుతం వృద్ధులకు ఆశ్రమాన్ని బికేపల్లి వైయస్సార్ కాలనీ నందు అద్దె భవనంలోకి మార్చడం జరిగిందని,వారికి వీలుగా భోజనం చేయుటకు అనువుగా భోజనం టేబుల్ కావాలని ఎంపీడీవో లీలా మాధవికి తెలపడంతో వెంటనే తన తల్లి శాంతకుమారి పేరిట భోజనం టేబుల్ అందించారన్నారు.ఈ సందర్భంగా లీలా మాధవి,వారి కుటుంబ సభ్యులకి సంస్థ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# అట్టహాసంగా శ్రీ వెంకటేశ్వర హోటల్ ప్రారంభం

**- హాజరైన టిడిపి నాయకులు,బీసీ నాయకులు**



మదనపల్లె (ప్రజా సీమ) : టిడిపి టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మచెరువుమిట్ట,జగన్ కాలనీ,హనుమాన్ జంక్షన్ వద్ద శ్రీ వెంకటేశ్వర హోటల్ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవానికి తెలుగుదేశం పార్టీ,బీసీ సంఘాల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలోనూ హోటల్ నిర్వహించిన శంకర అందరికీ సుపరిచితుడన్నారు.తిరిగి ఆయన అదే రంగంలోకి ప్రవేశించి హోటల్ ప్రారంభించడం శుభసూచకమన్నారు. తెలుగుదేశం పార్టీలో టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్న శంకర వ్యాపార రంగంలోనూ రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం హోటల్ నిర్వాహకులు శంకర మాట్లాడుతూ మా హోటల్ నందు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం సంగటి,చికెన్,మటన్,బోటి వంటివి అందుబాటులో ఉంటాయన్నారు.అదేవిధంగా ఆర్డరుపై శాఖాహారం,మాంసాహారం తయారుచేసి ఇవ్వబడునన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో చేనేత కార్మికులు,దినసరి కూలీలు ఎక్కువగా నివసిస్తున్నారని వారికి అనవుగా మా హోటల్ నందు ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నామన్నారు.కావున మా హోటల్ ని సందర్శించి రుచులను ఆస్వాదించాలని ఆయన కస్టమర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి,వెంకటరమణ,వెంకట లక్ష్మమ్మ,ముసలికుంట నాగయ్య,గంగరాజు, రాజశేఖర్,రమణ, స్వర్ణకుమారి, శ్రీరాములు,రామ్మూర్తి,పూజారి అంజి,జి.కృష్ణమూర్తి,కలిచర్ల రామూర్తి,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గల్లీ నుంచి ఢిల్లీ దాకా!

తగ్గిపోతున్నాయి. ఒకప్పుడు గ్రామానికి జీవనాడిగా ఉన్న నీటి వనరులు నెమ్మదిగా కనుమరుగవుతున్నాయి. అందుకే ఇప్పుడు చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, కాలువల శుభ్రత, భూగర్భజలాల పెంపు వంటి అంశాలపై కూడా పంచాయతీరాజ్ వ్యవస్థ అదే స్థాయి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎందుకంటే రోడ్లు గ్రామాన్ని అభివృద్ధి చేస్తాయి, శుభ్రత ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. కానీ నీరు మాత్రమే గ్రామాన్ని బతికిస్తుంది.

## "అధికారి" దూకుడు

కొత్త ప్రభుత్వం పరిపాలనా వ్యవస్థపై కూడా ఫోకస్ పెట్టింది. గత ప్రభుత్వ కాలంలో రాజకీయాలకు దగ్గరగా పనిచేసిన అధికారులపై సమీక్ష మొదలైనట్లు సమాచారం. ప్రభుత్వ శాఖల్లో పనితీరు, పారదర్శకత, అవినీతి అంశాలపై ప్రత్యేక పరిశీలన జరుగుతోందని తెలుస్తోంది. కొత్త చీఫ్ సెక్రటరీ ఇప్పటికే "పారదర్శక పరిపాలన" లక్ష్యమని ప్రకటించడం కూడా దీనికి సంకేతంగా భావిస్తున్నారు. కొన్ని కీలక శాఖల్లో మార్పులు, ఫైళ్ల పునర్విమర్శ, పెండింగ్ కేసుల పరిశీలన వేగంగా జరుగుతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.


**స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లపై మళ్లీ ఫోకస్**

కోల్ స్మగ్లింగ్, క్యాటిల్ స్మగ్లింగ్ కేసులు మళ్లీ చర్చలోకి వచ్చాయి. గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించినప్పటికీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అనేక కేసులు నెమ్మదించాయనే విమర్శలు వచ్చాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం రావడంతో ఆ విచారణలు వేగ అందుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో అభిషేక్ బెనర్జీ పేరు వినిపించిన కొన్ని కేసులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అయితే ఇప్పటివరకు అధికారికంగా కొత్త కేసులు నమోదు కాలేదుగానీ రాజకీయంగా మాత్రం ఈ అంశాలు పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి.

**యువతపై ముఖ్యమంత్రి ఫోకస్**

ఉద్యోగాల భర్తీ, వయోపరిమితి దాటిపోయిన అభ్యర్థులకు సడలింపుల అంశం కూడా యువతలో కొత్త ఆశలు పెంచింది. సంవత్సరాలుగా పరీక్షలు వాయిదా పడటం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలనే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు శాఖల్లో ఖాళీల లెక్కలు సేకరిస్తుండగా త్వరలో పెద్ద ఎత్తున నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో యువతలో కొత్త ప్రభుత్వంపై ఆసక్తి పెరుగుతోంది.

# గంగమ్మ తల్లి ని దర్శించుకున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి





తిరుపతి జిల్లా ( ప్రజాసీమ ): తిరుపతి పట్టణంలో తాతయ్యగుంట శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి.

# సేవే లక్ష్యంగా అవోపా స్థాపితం

**- ఘనంగా కెఆర్ కృష్ణయ్య చెట్టి జయంతి**

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: అవోపా స్థాపకుడు కృష్ణయ్య చెట్టి, ఆర్యవైశ్య పేదల అభ్యున్నతికి, సేవే లక్ష్యంగా చేసుకుని ఆ సంస్థ ని ఏర్పాటు చేశారని వేంపల్లె అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక అమ్మవారిశాల కార్యలయంలో కృష్ణయ్య చెట్టి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆ సంస్థ ఆశయ సాధన దిశగా అడుగులు వేస్తున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. వేంపల్లెలో పలు వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు



వివరించారు. ఈ కార్యక్రమంలో అవోపా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్. సిఐటియు అనుబంధం జిల్లా నూతన కమిటీ!

### తిరుపతి జిల్లా అధ్యక్షులుగా కనుపర్తి కిరణ్ కుమార్ ఏకగ్రీవం



రైల్వే కోడూరు ( ప్రజాసీమ ): తిరుపతి జిల్లా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కోడూరు గౌరవ అధ్యక్షులుగా కే మస్తానయ్య, ప్రెసిడెంట్- కనుపర్తి .కిరణ్ కుమార్, సెక్రెటరీ-ఎన్. నాదముని రెడ్డి చీఫ్ అడ్వైజర్. పి. శివప్రసాద్ రెడ్డి ట్రెజరర్-ఆర్. పురుషోత వర్కింగ్ ప్రెసిడెంట్ డి.మురళీకృష్ణ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ-బి.జ్యోతిబసు,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ-ఓవి .రమణ ఆర్గనైజింగ్ సెక్రటరీస్-సిహెచ్. నారాయణ, కే .రవీంద్ర, ఉపాధ్యక్షులుగా, ఎం. వెంకటరమణ,కయ్యూరు .రవీంద్ర ఆర్ .మాబు,ఎల్ .జగదీశ్వర్ రెడ్డి కయ్యూరు. ప్రసాద్ పి. చైతన్య, సహాయ కార్యదర్శులుగా,ఎల్. లక్ష్మణరావు,జి. ఏడుకొండలు వి. మునిశేఖర్,తేజ పి సునీల్ శివకుమార్ ఎన్నికయ్యారు.

# మంత్రి ఆనం ని కలిసిన జనసేన నేత

### - ఘనంగా సత్కారం

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: హనుమాన్ జయంతి సందర్భంగా గండి వీరాంజనేయ స్వామి దర్శనార్థం గండి క్షేత్రాన్ని విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని జనసేన సీనియర్ నాయకుడు దాసరి రవిశంకర్ కలిశారు. ఈ సందర్భంగా శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ప్రసిద్ధిగాంచిన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం కుంభాభిషేక మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఆలయానికి చేరుకున్న మంత్రికి అధికారులు, పాలక మండలి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, పాలక మండలి చైర్మన్ వెంకటస్వామి, అర్చకులు రాజాస్వామి, కేసరిస్వామి తదితరులు పాల్గొన్నారు.



# యువతపై కూటమి ప్రభుత్వం అణచివేత చర్యలు మానుకోవాలి


### - యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె వైసీపీ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్,అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యువతపై జరుగుతున్న ఒత్తిళ్లు,అక్రమ కేసులు,వేధింపులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరం యువజన విభాగం అధ్యక్షుడు బాలును పోలీసులు వేధింపులకు గురిచేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. నిరంతర పోలీసుల బెదిరింపులు,ఒత్తిళ్లు తాళలేక ఆయన చేతిని కోసుకోవడం బాధాకర ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో యువతకు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తపరచే హక్కు ఉందని,రాజకీయ కక్షసాధింపులతో యువ నాయకులను మానసికంగా వేధించడం సరైంది కాదన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినా యువతను లక్ష్యంగా చేసుకుని వేధించడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని విమర్శించారు. విపక్ష పార్టీలకు చెందిన యువకులపై కక్షపూరిత రాజకీయాలు పెరిగిపోయాయని,ఇళ్లపై దాడులు చేయడం,పోలీస్ స్టేషన్లకు పిలిచి మానసికంగా హింసించడం వంటి చర్యలు రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయన్నారు. ప్రజల సమస్యలపై స్పందించే గొంతులను అణచివేయడానికి అక్రమ కేసులు,బెదిరింపులు, అరెస్టులను ఆయుధాలుగా ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. యువత రాజకీయంగా చైతన్యవంతం కావడం ప్రజాస్వామ్యానికి బలమని,అలాంటి యువతను అణచివేయాలని ప్రయత్నించడం కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం వెంటనే యువతపై జరుగుతున్న వేధింపులను ఆపి ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శరత్ రెడ్డి,అశోక్ రాయల్,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు మల్లమ్మ జాతరకు హాజరైన శ్రీరామ్ చినబాబు


### - అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష



కురబలకోట (ప్రజా సీమ) : తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,ఎగువ చెన్నామర్రి గ్రామంలో ఏనుగు మల్లమ్మ జాతర ఘనంగా జరిగింది. ఈ జాతరకు రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుని హాజరుకాగా స్థానిక నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి కృపాకటాక్షాలతో సమయానికి వర్షాలు కురిసి,పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు. ఇందులో భాగంగా ప్రజలు,కార్యకర్తలు శ్రీరామ్ చినబాబుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ యాదవ్,నరసింహ యాదవ్,వాల్మీకి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ప్రభాకర్,చీకలబైలు శ్రీకాంత్,రవి,శివ,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు అనధికారిక సైలెన్సర్ మార్పులపై ప్రత్యేక తనిఖీలు

### - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
### - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్చరిక




మదనపల్లె (ప్రజా సీమ) : రోడ్డు భద్రతకు విఘాతం కలిగించే విధంగా వాహనాలకు అనధికారికంగా మార్పులు చేయడాన్ని అరికట్టేందుకు జిల్లా రోడ్డు భద్రత కమిటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు మదనపల్లె పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల మెకానిక్ వర్క్‌షాప్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో మొత్తం 12 వర్క్‌షాప్‌లను తనిఖీ చేయగా వాటిలో మూడు వర్క్‌షాప్‌లలో వాహనాలకు అధిక శబ్దం వచ్చే విధంగా మార్పు చేసిన సైలెన్సర్లు అమర్చడం,రోడ్డు భద్రతా నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక యాక్సెసరీస్ అమర్చడం గుర్తించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వర్క్‌షాప్ యజమానులకు వెంటనే హెచ్చరికలు జారీ చేసి,ఇకపై ఇలాంటి అనధికారిక మార్పులు చేపట్టరాదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఉల్లంఘనలు పునరావృతమైతే మోటార్ వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,వాహన యజమానులు నిబంధనలకు అనుగుణంగా మాత్రమే వాహనాలలో మార్పులు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు శివలింగయ్య,శ్రీహరి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నిస్వార్థ రాజకీయాలకు మారుపేరు పచ్చిపాల తులసి రామకృష్ణ

### - వారికి రాష్ట్రస్థాయి పదవులు వరించడం శుభసూచకం
### - ఘనంగా సన్మానించిన ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ



మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ ఆచారిలను మదనపల్లె ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించడం జరిగిందని సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ పచ్చిపాల తులసి కౌన్సిలరుగా మూడుసార్లు 15 సంవత్సరాలు ప్రజలకి సేవ చేసి,వార్డులో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూ అందరి మన్ననలను పొందడం సంతోషంగా ఉందన్నారు. ఒక మహిళగా రాష్ట్రస్థాయికి ఎదగడం బాధ్యతలు తీసుకోవడమనేది గొప్ప పరిణామమని,మహిళ ఏ బాధ్యత తీసుకున్న పూర్తి స్థాయిలో పనిచేస్తారనడానికి,ఆ పదవికి న్యాయం చేసే స్థాయిలో పనిచేయగలుగుతారనేందుకు తులసినే నిదర్శనమన్నారు. ఒకే కుటుంబంలో భార్యభర్తలు రాజకీయ రంగంలో రాణిస్తూ పదవులు అలంకరించడం వారికి చిత్తశుద్ధికి నిదర్శనమని గుర్తుచేశారు. మహిళలు ఉన్నత పదవులు చేపట్టాల్సిన అవసరమున్నదని,రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహిళలు 50 శాతం గ్రామపంచాయతీ నుంచి అసెంబ్లీ,పార్లమెంట్ వరకు ఉన్నప్పుడే అభివృద్ధి జరుగుతుందన్న మాటలను గుర్తుచేస్తూ పచ్చిపాల తులసి రామకృష్ణలకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# జీలుగుతో భూమి సారవంతం


### - మండలానికి 50 క్వింటాళ్ల విత్తనాలు కేటాయింపు
### - రేపటి నుంచి రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ
### - మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు




వీరబల్లి(ప్రజా సీమ) : జీలగ పంటను పచ్చి ఎరువుగా ఉపయోగించడం వల్ల భూమి సారవంతత పెరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం కూటమి నాయకులతో కలిసి రైతులకు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ కార్బన్ శాతం మెరుగుపడి పంటలకు మంచి దిగుబడి లభిస్తుందని వ్యవసాయ నిపుణులు తెలియజేస్తున్నారన్నారు. మండలానికి 50 క్వింటాళ్ల జీలగ విత్తనాలను వ్యవసాయ శాఖ కేటాయించడం జరిగిందన్నారు 50 శాతం సబ్సిడీపై వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. పది కిలోల విత్తనాల ధర 800 రూపాయలుగా నిర్ణయించాలని చెప్పారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వై రెడ్డప్పరెడ్డి, ఏవో స్వాతి, రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగార్జున ఆచారి, సహకార సంఘం డైరెక్టర్లు నరేంద్ర గౌడ్, లక్ష్మారెడ్డి,విజయ భాస్కర్, జై చంద్ర ఈశ్వరయ్య ,నరసింహులు రైతులు పాల్గొన్నారు.


# తులసి రామకృష్ణ దంపతులను అభినందించిన రాందాస్ చౌదరి

మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలను జనసేన పార్టీ రాయలసీమ జిల్లాల కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం వారిరువురిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ తులసి రామకృష్ణ దంపతులు ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. పార్టీ అధికారంలో లేనప్పుడు వారు అహర్నిశలు శ్రమించారన్నారు. అంతేకాకుండా 20వ వార్డు కౌన్సిలరుగా హ్యాట్రిక్ విజయాలు సాధించి చరిత్ర సృష్టించారన్నారు. పార్టీ బలోపేతానికి వారు చేసిన సేవలను గుర్తించి అధిష్టానం పచ్చిపాల తులసిని టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా,రామకృష్ణ ఆచారిని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరుగా ఎంపిక చేయడం శుభసూచకమన్నారు. వారు రాజకీయంగా తనకు అత్యంత సన్నిహితులని,ఇదే స్ఫూర్తితో పనిచేసి భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం రాందాస్ చౌదరిని తులసి రామకృష్ణ ఆచారి దంపతులు ఘనంగా సన్మానించారు.



# అంజన్న స్వామికీ ప్రత్యేక పూజలు

## - స్వామిని దర్శించుకున్న తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామికీ ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం వీరాంజనేయ స్వామి కుంభాభిషేక మహోత్సవాల్లో ఆయన పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ గండి క్షేత్రం అతిప్రాచీమైన, పరమపవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రమని, పాపాఘ్నినది కుడి గట్టున శేషాచల పర్వతశ్రేణుల్లో నిర్మితమైందన్నారు. పాపాఘ్ని నది పవిత్రమైందని, అందులో ఐదు ప్రదేశాలు మరింత పవిత్రమైందని తెలిపారు. నందికొండ, గండిక్షేత్రం, పావురాల గుట్ట, సంగమేశ్వర దేవస్థానం, పాపాఘ్ని, పెన్నా నదిలో కలిసేచోటు పరమ పవిత్రమైన స్థలాలని పురాణాలు చెబుతున్నాయని వెల్లడించారు. పవిత్ర స్థలాల్లో ఒకటైన వాయుక్షేత్రం వద్ద గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నిర్మితమైందన్నారు. ప్రాచీన కాలంలో వాయు దేవుడు ఇక్కడ నివసించే వాడని, ఈ ప్రాంతానికి వాయుక్షేత్రంగా పేరు ఉందన్నారు. రావణ సంహారం అనంతరం శ్రీరామచంద్రుడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వెళ్లేటప్పుడు వాయుదేవుని ఆహ్వానం మేరకు శ్రీరామ చంద్రుడు ఇక్కడ ఉన్నాడని ఆ సమయంలో ఆంజనేయుడు తనకు చేసిన సహాయానికీ కృతజ్ఞత భావంగా తన కోదండటంతో శేషాచల పర్వతశ్రేణుల్లోని ఒక రాతి ఫలకం మీద ఆంజనేయుని చిత్రాన్ని గీశాడని ప్రతీతి. వీరాంజనేయుని కరుణాకటాక్ష వీక్షణాలు ప్రజలందరిపై ప్రసరించాలని తులసిరెడ్డి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యుడు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేషు, వర్ణికలక్ష్మీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చమర్తి చొరవతో మరో 30 మందికి తిరుపతిలో ఉచిత కంటి సర్జరీలు





రాజంపేట(ప్రజా సీమ) నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న "కంటి వెలుగు - ప్రతి ఇంటికి'' సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో, ఉచిత కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేసిన 30 మంది బాధితులను మంగళవారం ప్రత్యేక బస్సులో తిరుపతిలోని సురేందర్ రెడ్డి హాస్పిటల్‌కు పంపించారు. ఈ వాహనాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు స్వయంగా జెండా ఊపి ప్రారంభించి, కంటి ఆపరేషన్ అవసరం అయిన ప్రతి పేద వారికి మెరుగైన వైద్యం చేయిస్తాము అని భరోసా ఇచ్చారు. ఇది రెండో విడత కాగా, గత నెలలో ఇప్పటికే 25 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేయించి వారికి చూపుని ప్రసాదించారు. పేదలకు మెరుగైన కంటి వైద్యం అందాలనే సంకల్పంతో చమర్తి చేస్తున్న ఈ కృషిపై స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భద్రత కల్పించడమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తమకు ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నందుకు బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ, చమర్తి జగన్ మోహన్ రాజు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల కళ్లలో వెలుగులు నింపుతున్న ఆయన సేవా గుణాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రాజు, ఏఎంసీ చైర్మన్ సుబ్బ నరసయ్య, సింగిల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,రాజంపేట రూరల్ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, రాజంపేట టౌన్ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు, టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,సింగిల్ విండో డైరెక్టర్ పరశురాం, సర్పంచ్ హరి, సీనియర్ నాయకులైన కోవూరి సుబ్రహ్మణ్యం నాయుడు, సంజీవరావు, డాక్టర్ నవీన్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# చీనీ తోటలను సందర్శించిన ఉద్యానవన శాస్త్రవేత్తలు



రైల్వే కోడూరు ( ప్రజా సీమ ): తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలంలోని బాలిరెడ్డిపల్లి గ్రామంలో చీనీ తోటలను పరిశీలించిన డాక్టర్ టి తనూజ శివరాం, యోహాను, మచ్చా భాస్కర్. ఈ సందర్భంగా నేను కాపాడుకుంటూ పంటను రక్షించుకోవడానికి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా నేలలోని ప్రేమను కాపాడుకోవడానికి మొక్కల మొదల చుట్టూ ఎండు ఆకులు వరిగడ్డి లేదా నల్ల పాలిథెన్ తో (8-19 సెం. మీ ) వద్ద మల్చింగ్ చేయడం పూత, కాయలు ఏర్పడడం, కాయలు పెరగడం వంటి కీలక దశలో వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి నాణ్యమైన దిగుబడిని మెరుగుపరుచుకోవడానికి బిందు సేద్యం డ్రిప్ ఇరిగేషన్ అమలు చేయడం మరియు ఎండ తీవ్రత అధికమైనప్పుడు ఆకులు ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడే కెమూలిన్ (3-5%) లేదా లిక్విడ్ పాపిలోన్ (1%) వంటి ఆంటీ ట్రాన్సిడెంట్లను వాటితో పాటు 1% ఖచీ3 ( 13-0-45) ను ఆకులపై పిచికారి చేయడం ద్వారా నీటి ఎద్దడి సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఈ సందర్భంగా రైతులకు వారు సూచించారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## - జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ - పనుల పురోగతిపై పరిశీలన





వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:నియోజకవర్గంలోని చక్రాయపేట, వేంపల్లె మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు.

బుధవారం గండి సమీపంలోని పాపాఘ్ని నదిలో 300 గ్రామాలకు తాగునీరు అందించే పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులు పరిశీలించారు. అనంతరం ఆర్డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో మెగా ప్రాజెక్ట్ ఏజెన్సీ నిర్వహణలో జరుగుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. పనుల్లో అలసత్వం వీడి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం చక్రాయపేట, వేంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ బిల్డింగుల నిర్మాణ పనులను పరిశీలించారు. పాఠశాలలు పునః ప్రారంభం నాటికి వీటిని నిర్వహణలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరు మేలు జాతి గిత్తలను ఆదరించాలి

## - పశువుల సంతలో దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలి - కళేబరాలకు తరలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి - కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి డిమాండ్





మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా,పుంగనూరు మేలు జాతి గిత్తలకు అధిక ప్రాధాన్యతనిచ్చి వాటి సంతతిని మరింత పెంచేలా కృషిచేయాలని కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి కోరారు.బుధవారం పుంగనూరులోని మార్కెట్ యార్డును సందర్శించారు.సంతలో ఉన్న గిత్తలు,పుంగనూరు జాతి ఆవులు,కోడిద్దెలు,పాడి పశువులను సందర్శించి అక్కడ నెలకొన్న దళారీ వ్యవస్థను తెలుసుకున్నారు.ఈ దళారి వ్యవస్థ ద్వారా రైతులు నష్టపోతున్నట్లు వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.దళారులు రైతులను మోసగించి తక్కువ ధరలకు కొనుగోలు చేసి,తిరిగి వారు అధిక ధరలకు అమ్ముతున్నట్లు సింగం రామకృష్ణారెడ్డి పర్యటనలో తెలుసుకున్నారు.ఈ దళారి వ్యవస్థను స్థానికంగా ఉన్న వ్యాపారులే ప్రోత్సహిస్తున్నారని, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.అనంతరం సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పుంగనూరు మేలు జాతి ఆవులు గుర్తింపు తెచ్చుకున్నట్లు చెప్పారు.పొట్టి జాతికి చెందిన ఈ సంతతిని మరింత ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని తెలియజేశారు.అంతేకాకుండా కళేబరాలకు తరలికుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.హిందువులు ఆవులను ఎంతో పవిత్రంగా భావిస్తారని,ఇలాంటి ఆవులను కళేబరాలకు తరలించడం ఏంటని ప్రశ్నించారు.పుంగనూరు మార్కెట్ యార్డులో జరుగుతున్న మోసాలను,దళారీ వ్యవస్థను రూపుమాపేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ,కిసాన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ నీలం రమేష్ సూచనలతో తాను పుంగనూరు మార్కెట్ యార్డును సందర్శించినట్లు తెలిపారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రతి రైతుకు మేలు జరుగుతుందని,వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రైతులను కోరారు.సింగం రామకృష్ణారెడ్డి పుంగనూరు మార్కెట్ యార్డుకు వచ్చి పాడిరైతుల సమస్యలను తెలుసుకున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు చెన్నకృష్ణ,మంగూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంగా సాగిన దోబిఘాట్ ఉబ్బదేవర్ల పండుగ

## - శ్రీ బోయకొండ గంగమ్మ తల్లికి రజకులు ప్రత్యేక పూజలు

## - హాజరైన రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ ముసలికుంట నాగయ్య





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె పట్టణం అమ్మచెరువు దోబి ఘాట్ నందు ఉబ్బదేవర్ల పండుగ ఆధ్యాత్మిక శోభతో ఉట్టిపడింది.అలాగే శ్రీ బోయకొండ గంగమ్మ తల్లికి రజకులు ప్రత్యేక పూజలు పండుగ వాతావరణంలో నిర్వహించారు.బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముసలికుంట నాగయ్య హాజరు కాగా శ్రీరామ రజక సంఘం అధ్యక్షులు కె.వెంకటరమణ మరియు సంఘం సభ్యులు కలసి ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి,శాలువాతో సన్మానించారు.అలాగే ఆలయంలో విశేష పూజలు నిర్వహించి,అమ్మవారి కృపాకటాక్షానికి పాత్రులయ్యారు.

ఈ వేడుకల్లో భాగంగా ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా అనవాయితీగా అమ్మచెరువు ధోబి ఘాట్ బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద ఉబ్బదేవర్లు నిర్వహించడం ఈ సందర్భంగా రజకులంతా కలిసి పండుగ చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.తరతరాలుగా వస్తున్న ఆచారాలను,సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.బోయకొండ గంగమ్మ తల్లి ఆశీస్సులు రజక కుటుంబాల అందరికీ ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే రజక కుటుంబ సభ్యులందరికీ ఉపదేవర్ల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అందరం ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.శ్రీరామ రజక సంఘం అధ్యక్షులు కె.వెంకట రమణ మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి ఆలయ వార్షికోత్సవంతోపాటు ఉబ్బ దేవర్లను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకోవడం జరుగుతోందని తెలిపారు.తమ కులవృత్తి బాగుండాలని,అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి పాలాభిషేకం చేసి,దీలు,బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నామన్నారు.అమ్మచెరువు ధోబిఘాట్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర,వేమన్న,మస్తాన్ వలి,ఈశ్వరయ్య,విజయ్ం,హరి, రమణమ్మ, కుమారి,ఈశ్వరమ్మ,కవిత,జయచంద్ర,వర,నాగరాజులు పాల్గొన్నారు.

# అర్హుల ఇంటి వద్దకే సంక్షేమం

## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు







రాజంపేట,(ప్రజా సీమ) : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల గడప దాకా చేరుతున్నాయని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.బుధవారం నాడు నాడు రాజంపేట మండలం, మిట్టమీద పల్లె నందు పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ – గ్రామ పార్టీ సమావేశాలు" కార్యక్రమంలో భాగంగా పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడు తూ ప్రజల సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యం అని అంతేకాకుండా ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలియజేశారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత చంద్రబాబు దేనని,ప్రతి మనిషి ఏదోరకంగా ప్రభుత్వం నుంచి లబ్ది పొందుతున్నారని చమర్తి జగన్ మోహన్ రాజు కొనియాడారు. అంతకుముందు గ్రామ పర్యటనలో వివిధ రకాల సమస్యలను తీసుకురాగా ప్రధానంగా కరెంటు ఫోల్స్ ,రోడ్ల సమస్యలు, భూమి ఆన్లైన్ సమస్యలు ప్రధానంగా వారి దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన చమర్తి స్పందిస్తూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు,సింగల్ విండో చైర్మన్ ముల్లుగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు నాయుడు,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మిట్టమీద పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు గుడారు నరేష్,సీనియర్ నాయకులు నాగినేని నాగేశ్వరరావు,పత్తిపాటి రవికుమార్ నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ సింగన పరుశురాం,సుండువారిపల్లె రమణ, సుధీర్, సీనియర్ నాయకులు కళాధర్,మాజీ వైస్ సర్పంచ్ నాగినేని నరసింహులు,పలువురు పార్టీ ముఖ్య నాయకులు

# విద్యావికాసానికి, సామాజిక భద్రతకు పెద్దపీట

### - బాలికల భవిష్యత్తుపై భరోసా - "కిషోర వికాసం"లో దిశానిర్దేశం.


### -మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

### - దివ్యాంగులకు సొంత నిధులతో బస్సు పాసుల పంపిణీ











సుండుపల్లె(ప్రజా సీమ) విద్యా వికాసానికి, సామాజిక భద్రతకు, మహిళల రక్షణ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు తెలియజేశారు. చమర్తి జగన్ మోహన్ రాజు టీ. సుండుపల్లి మండలంలో పర్యటిస్తూ పలు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన మెరిట్ విద్యార్థులకు ఆయన ప్రోత్సాహకాలను అందజేశారు. విద్యార్థుల కష్టాన్ని అభినందిస్తూ,వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.దీనితోపాటు తన సొంత నిధులతో దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను చేయించి పంపిణీ చేసి వారికి అండగా నిలిచారు. అనంతరం జరిగిన "కిషోర వికాసం" మరియు "బేటీ బచావో – బేటీ పడావో" కార్యక్రమాల్లో చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు దిశానిర్దేశం చేశారు. బాలికలు తాము కన్న కలలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయాలని,చదువుతోనే సాధికారత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ,అటువంటి పద్ధతులు బాలికల బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలని,వారి ఎదుగుదలకు తోడ్పడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అంతకముందు కోటూరు శ్రావణి అని మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును జగన్ మోహన్ రాజు అందజేశారు. ఈకార్యక్రమంలో టీ.సుండుపల్లి మండల స్థాయి అధికారులు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేరుకు పోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలి

### - జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి.(ప్రజా సీమ) : జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే పూర్తిగా తొలగించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ ఎంపీడీఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా వ్యర్థాలు లేకుండా సమగ్ర కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మండలాలు, గ్రామ పంచాయతీలలో వ్యర్థాలను గుర్తింపు,విభజన,శుద్ధి,మరియు శాశ్వత పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైన యంత్రాలు, సిబ్బంది, నిధులను సమకూర్చి కొని పనులను పురమాయించి వేగవంతం చేయాలని ఆదేశించారు.

# చి.నాగిరెడ్డి త్రిషూల్ 4వ జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ





గుడివాడ,(ప్రజా సీమ): చి. నాగిరెడ్డి త్రిషూల్ (తండ్రి శివశంకర్) 4వ జన్మదినోత్సవం సందర్భంగా బేతవోలు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం గుడివాడలోని ఐ లవ్ గుడివాడ పాయింట్, ఓవర్ బ్రిడ్జి వద్ద ప్రయాణికులు, బాటసారులకు ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 204 కృష్ణాజిల్లా గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో తాపం, వడదెబ్బ నివారణకు దాహం ఉన్నా లేకపోయినా తరచూ మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, లెమన్ వాటర్ తీసుకోవాలని సూచించారు. సాధ్యమైనంతవరకు మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. "మానవసేవే మాధవసేవ" అనే దృక్పథంతో ముందుకు వస్తున్న దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని వాకర్స్ క్లబ్బులు గత 20 రోజులుగా నిత్య కార్యక్రమంగా మజ్జిగ పంపిణీ చేపడుతుండటం గవర్నర్గా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బేతవోలు వాకర్స్ అధ్యక్షుడు సానా భోగేశ్వరరావు, కార్యదర్శి కంచరపల్లి నాగేశ్వరరావు, కోశాధికారి సూర్యం, కుటుంబయ్య, నాగేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం మహిళా వాకర్స్ అధ్యక్షురాలు జెవివి కుమారి, కార్యదర్శి ప్రసన్నాంబ, కూరాకుల విష్ణు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలుగు యువత ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



(ప్రజా సీమ) :మే 13 (గుడివాడ):వేసవిలో పాదచారుల దాహార్తి తీర్చేందుకు లోయ విజయ్ నేతృత్వంలో ఉచిత మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసారు. తెలుగు యువత చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని నాయకులు కొనియాడారు. తెలుగు యువత ఆధ్వర్యంలో లోయ విజయ్ యాదవ్ నేతృత్వంలో నాగవరప్పాడు వంతెన వద్ద వేసవికాలం పాదచర్ల దాహార్తి తీర్చేందుకు గాను మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మజ్జిగ చలివేంద్రాన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా తెలుగు యువత ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లోయ శివాజీ , నేరుసుకాశి లోయ విజయ్, దొండపాటి మహేష్, అట్లూరి శశి, వేసుపోగు ఇమ్మానియేల్, లోయ గిరిధర్ , కొలుసు సతీష్, గొర్ల శ్రీలక్ష్మి, కొలుసు కృష్ణారావు, వెంకటేశ్వరరావు, వేసుపోగు సాగర్. తదితరులు పాల్గొన్నారు.

# వేద హెర్బల్ ఆర్గానిక్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట:మే 13 (ప్రజా సీమ): జగ్గయ్యపేట పట్టణం లోని గాంధీ బొమ్మ సెంటర్ సమీపంలో జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మైలవరపు రామ నరసింహారావు నూతనంగా ఏర్పాటు చేసిన "వేద హెర్బల్ ఆర్గానిక్ స్టోర్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొని స్టోర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని, సహజసిద్ధమైన మరియు ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు ప్రజలకు నాణ్యమైన హెర్బల్ మరియు ఆర్గానిక్ ఉత్పత్తులను అందించే లక్ష్యంతో ఈ స్టోర్ ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు, అనంతరం స్టోర్ నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపార వేత్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 21 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

### - మొత్తం 22870 మంది విద్యార్థుల దరఖాస్తు

### - తొలిసారి సెకండ్ ఇయర్ వారికి కూడా ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసే అవకాశం - పకడ్బందీగా ఏర్పాట్లకు కలెక్టర్ ఆదేశం

ఒంగోలు, మే 13 : ఈనెల 21వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాల ని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. పరీక్షల నిర్వ హణకు తీసుకోవలసిన చర్యలపై బుధవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన హైపవర్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్.ఐ.ఓ. కె.ఆంజనేయులు మాట్లాడుతూ ఈ పరీక్షలకు జనరల్ కేటగిరీలో మొదటి సంవత్సరం విద్యార్థులు 13,480 మంది, రెండవ సంవత్సర విద్యార్థులు 7712 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది ఒకేషనల్ విద్యార్థులు 892 మంది, రెండవ ఏడాది విద్యార్థులు 786 మంది పరీక్షలు రాయబోతున్నట్లు చెప్పారు. మొత్తంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 22,870 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. గత ఏడాది వరకు ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు మాత్రమే ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసే అవకాశం ఉందని, ఈసారి రెండో ఏడాది విద్యార్థులకు కూడా ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసే అవకాశాన్ని బోర్డు కల్పించినట్లు ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో అడ్వాన్సుడు సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తెలిపారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# మల్లాడికి శుభాకాంక్షలు తెలిపిన లకనం



నాగాయలంక (ప్రజా సీమ) పుదుచ్చేరి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అగ్నికుల క్షత్రియుల ప్రియత నేత మల్లాడి కృష్ణారావు కు అగ్నికుల క్షత్రియుల చైతన్య వేదిక కన్వీనర్ లకనం నాగాంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన నాగాయలంక లో విలేఖర్లతో మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల తో పాటు జాతీయ గుర్తింపు పొందిన కృష్ణారావు లాంటి రాజకీయ నాయకులు అరుదుగా ఉంటారని కొనియాడారు. వీరు చేసే సేవల ద్వారా అగ్నికుల క్షత్రియుల జాతి చరిత్ర విశ్వవ్యాప్త కాగలదని లకనం నాగాంజనేయులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీడీపీ నాయకుడు నాయుడు ను పరామార్శించిన లకనం,మండవ



నాగాయలంక (ప్రజా సీమ): కృష్ణాజిల్లా నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం నాయకులు నాయుడు ముత్తేశ్వరరావు రెల్లుగడ్డి నివాస గృహం సోమవారం సాయంత్రం అగ్ని ప్రమాదానికి గురై దగ్ధం కాగా బుధవారం తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు లకనం నాగాంజనేయులు, దివి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావులు సంగమేశ్వరం గ్రామంలో ముక్తేశ్వరరావు ను కలిసి పరామర్శించారు. నిత్యావసర సరుకులు నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అగ్ని ప్రమాద ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద ఐన ముక్తేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం తో పాటు, పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్రి కృష్ణమూర్తి నాగిడి తాతారావు,సంగమేశ్వరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ విశ్వనాథపల్లి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కొనవద్దని ప్రధాని పిలుపుతో స్వర్ణకారులు ఉపాధి పై చావు దెబ్బ

## - స్వర్ణకారులు రోడ్డున పడకుండా ప్రత్యామ్నాయ ఉపాధిని చూపాలి
## - అఖిల భారత స్వర్ణకార సంఘం జాతీయ కార్య దర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

మదనపల్లె మే 13, : భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏడాది పాటు బంగారు కొనవద్దని ప్రజలకు ఇచ్చిన పిలుపు పై అఖిలభారత స్వర్ణ కార సంఘం జాతీయ కార్యదర్శి మరియు విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని వ్యాఖ్యలు స్వర్ణకారుల జీవనోపాధిపై ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం చూపు తున్నాయన్నారు. స్వర్ణకారుల ఉపాధికి నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూపించి తదనంతరం బంగారం కొనవద్దని ప్రధాని పిలువునిస్తే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. తరతరాలుగా స్వర్ణ కార వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న లక్షలాది కుటుంబాలు భారత ప్రధాని పిలుపుతో సంక్షోభంలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు బంగారు దిగుమతు లపై 6 నుండి 15 శాతం కేంద్ర ప్రభుత్వం సుంఖం విధించడం పైన స్వర్ణ కారుల పరిస్థితి గోరు చుట్టు పై రొకటి పోటు అన్న చందంగా మారిందని పేర్కొన్నారు. బంగారు వినియోగ దారులు కొనుగోళ్ళ పైన ఆసక్తి తగ్గించు కోవాలనే ప్రధాని పిలుపు మార్కెట్ పరిస్థితులను తీవ్ర ప్రభావితం చేస్తున్నాయిని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలపై స్వర్ణకారులు ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవు తున్నారన్నారు. ఏడాది పొడవునా ప్రజలు బంగారం కొనవద్దని కోరడం వల్ల ప్రత్యక్షంగా స్వర్ణకారుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని సంఘం ఆందోళన చెందుతోందని దేశ జనాభాలో సుమారు 1.5 శాతం మంది ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తు న్నారు. బంగారం కొనుగొళ్ళు తగ్గితే ఈ వర్గం భారీగా ఉపాధి కోల్పోయే ప్రమాదం లేక పోలేదన్నారు. ఒకవేళ వృత్తి దెబ్బతింటే, వారికి ప్రభుత్వం చూపే ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు ఏమిటని భాస్కరాచారి ప్రశ్నించారు. స్వర్ణకారుల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లేందుకు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు అఖిల భారత స్వర్ణకార సంఘం సిద్ధమ వుతోందని,? చేతివృత్తి దారులకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు లేదా సబ్సిడీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ?కార్పొరేట్ కంపెనీల పోటీని తట్టు కోలేక ఇబ్బంది పడుతున్న చిన్న తరహా స్వర్ణ కారులకు రక్షణ కల్పించాలని కోరారు. నగలు తయారీ దారులకు సరసమైన ధరకే ముడి బంగారం లభించేలా చూడాలని, ?బంగారం కేవలం అలంకార వస్తువు మాత్రమే కాదు, లక్షలాది కుటుంబాల కు అది జీవనాధారం అన్నారు.

# మహానాడు సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, (ప్రజా సీమ): నెల్లూరు సమీపంలోని ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో – ఈనెల 27, 28, 29 తేదీల్లో తెలుగుదేశం మహానాడు ఈరోజు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సన్నాహక కమిటీ సమావేశం – హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు. వేడుకకు వచ్చే అగ్రనేతలు, వీఐపీలు, అతిథులు, ప్రజాప్రతినిధులకు, ఆహ్వానం, వసతులు, భోజనాలు, వేదిక నిర్వహణపై నేతల సుదీర్ఘ సమీక్ష చివరిరోజు తరలివచ్చే లక్షలాదిమంది కార్యకర్తలకు రవాణా సౌకర్యం, భోజనాల ఏర్పాట్లపై పార్టీ నేతలకు సూచనలు చేసిన రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మహానాడు వసతుల కమిటీలో సభ్యుడిగా కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గం నుంచి వేల సంఖ్యలో పార్టీనేతలు, కార్యకర్తలు మహానాడుకు హాజరవుతారని తెలిపిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఏర్పాట్లకు సంబంధించి పార్టీ నియమించిన వివిధ కమిటీల కన్వీనర్లు, సభ్యులు సమన్వయంతో పనిచేసి, మహానాడును విజయవంతం చేయాలని పార్టీ పెద్దలు కోరారు.

# ఎస్. కొండేపాడు బాధితులకు మెరుగైన వైద్యం

## - పరామర్శించిన జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు









భీమవరం, ((ప్రజా సీమ): పశ్చిమ గోదావరి జిల్లా గణపవరం మండలం, ఎస్. కొండేపాడు గ్రామంలో సంభవించిన దురదృష్టకర ఆహార కలుషిత (ఫుడ్ పాయిజనింగ్) ఘటనపై జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించింది. ఈ ఘటనలో అస్వస్థతకు గురై భీమవరంలోని ఇంపీరియల్ మరియు భీమవరం ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న 12 మంది బాధితులను జిల్లా కలెక్టర్ శ్రీమతి సి. నాగరాణి, ఐ.ఏ.ఎస్., జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐ.పీ.ఎస్., మరియు జాయింట్ కలెక్టర్ శ్రీ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ఐ.ఏ.ఎస్.లు బుధవారం పరామర్శించారు. వీరితో పాటు గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి మరియు ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కనుమూరు రఘురామకృష్ణంరాజు, ఉంగుటూరు ఎమ్మెల్యే శ్రీ పత్సమట్ల ధర్మరాజు కూడా ఆసుపత్రులను సందర్శించి బాధితుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు అధికారులు బాధితులతో స్వయంగా మాట్లాడి, ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మరియు వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ, ఎటువంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. అనంతరం వైద్య అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కలెక్టర్, బాధితులకు అందిస్తున్న చికిత్స మరియు అందుబాటులో ఉన్న వైద్య సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్సలో ఎటువంటి జాప్యం జరగకుండా, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, ఘటనకు గల కారణాలపై విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ మరియు ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# మచిలీపట్నం ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డీకే బాలాజి





(ప్రజా సీమ)మచిలీపట్నం: మే 13. : జిల్లా కలెక్టర్ డీకే బాలాజి బుధవారం మధ్యాహ్నం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపోను ఆకస్మికంగా సందర్శించి పలు సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని మరుగుదొడ్లను తనిఖీ చేసిన కలెక్టర్ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. మరుగుదొడ్లలో నీటి సరఫరా సక్రమంగా ఉందో లేదో స్వయంగా కుళాయిలను తిప్పి పరిశీలించారు. అనంతరం ఆర్వో ప్లాంట్‌ను సందర్శించి తాగునీటి నాణ్యతపై ఆరా తీశారు. బస్ స్టేషన్ ప్రాంగణంలో తడి, పొడి చెత్త కోసం ఏర్పాటు చేసిన చెత్తబుట్టలను పరిశీలించిన కలెక్టర్, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సమాచార కేంద్రాన్ని, బస్సుల రాకపోకల వివరాలను తెలిపే పోస్టర్లను పరిశీలించి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. బస్ స్టేషన్ గోడలకు కళాత్మక రంగులతో అలంకరణ చేపట్టాలని, ముఖ్యంగా ఆకర్షణీయమైన చిత్రాలను పెయింటింగ్ చేయించాలని కలెక్టర్ సూచించారు. దీనివల్ల బస్ స్టేషన్కు సుందర రూపం వస్తుందని, తద్వారా ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు కొత్త అనుభూతి చెందుతారని చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. బస్సు వాహనాల స్క్రాప్ ఇనుముతో కళాత్మకంగా చేపను తయారుచేసి బస్ స్టేషన్ పై ఏర్పాటు చేసిన కళాఖండాన్ని ఆసక్తిగా పరిశీలించి జిల్లా కలెక్టర్, వినూత్నమైన ఆలోచన అని డిపో మేనేజర్ ను అభినందించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మచిలీపట్నం డిపో మేనేజర్ టి పెద్దిరాజు తదితర అధికారులు ఉన్నారు.

# గుడివాడలో ఘనంగా జర్నలిస్టు నేత మత్తి శ్రీకాంత్ కుమార్తె జాహ్నవి నిశ్చయ తాంబూలాల వేడుక

(ప్రజా సీమ):మే 13(గుడివాడ):ఉమ్మడి కృష్ణాజిల్లా జర్నలిస్టుల సంఘ అధ్యక్షుడు, అక్రిడేషన్ కమిటీ సభ్యుడు మత్తి శ్రీకాంత్ కుమార్తె జాహ్నవి నిశ్చయ తాంబూలాల వేడుక గుడివాడ ఆంజనేయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆత్మీయుల మధ్య ఘనంగా జరిగింది. దశాబ్దాలుగా జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఎంతోమంది జర్నలిస్టులకు మార్గదర్శిగా నిలిచిన శ్రీకాంత్ కుమార్తె నిశ్చితార్థం కొద్దిమంది సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా జరిగింది.జాహ్నవి-రాఘవేంద్రాలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఆర్డీవో బాలసుబ్రమణ్యం, సీఐలు కొండపల్లి శ్రీనివాస్, ఎల్. రమేష్, జర్నలిస్టు సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, ఐఎంఏ నాయకులు డాక్టర్ పాలడుగు వెంకటరావు, లింగం నాగేంద్ర నాథ్, సీనియర్ టీడీపీ నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ తదితర ప్రముఖులు అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మత్తి శ్రీకాంత్ మాట్లాడుతూ, "కుమార్తె నిశ్చితార్థం ఆత్మీయుల మధ్య నిరాడంబరంగా జరుపుకున్నామన్నారు. వివాహ మహోత్సవాన్ని మాత్రం జర్నలిస్టు మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. త్వరలోనే వివాహ తేదీ ప్రకటిస్తామని ,వధూవరులు జాహ్నవి, రాఘవేంద్రలతో పాటు ఇరు కుటుంబాల సభ్యులందరిపై మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను" అని శ్రీకాంత్ అన్నారు.

# ఆరోగ్యం



## ఎండాకాలంలో కూల్ వాటర్ తాగితే చనిపోతారా?

### వైద్యులు ఏం చెప్పారంటే?

మనిషికి నీరు అనేది చాలా ముఖ్యం. అన్నం తినకుండా అయినా మనిషి జీవించగలడేమో కానీ, నీరు తాగకుండా మాత్రం జీవించలేడు. సరైన సమయానికి, సరైన మొత్తంలో నీరు తాగితేనే మనం ఆరోగ్యంగా ఉండగలం. నీరు తాగడంలో ప్రతి వ్యక్తికి ఒక్కో రకమైన విధానం ఉంటుంది. కొంతమంది గోరువెచ్చని నీరు తాగుతారు, మరికొందరు వేడి నీరు తాగడం ఇష్టపడతారు, ఇంకొంతమంది ఐస్ నీరు తీసుకోవడం ఉత్తమంగా భావిస్తారు. అయితే చల్లటి నీరు తాగడం వలన మనిషి చనిపోతాడని పలు కథనాలు వినపడుతున్నాయి. వారు చల్లటి నీరు శరీరానికి హానికరం అని పేర్కొంటున్నారు. ఇంతకీ చల్లటి నీరు తాగడం అనేది నిజంగా హానికరమా? చల్లటి నీరు తాగడం వలన ఎలాంటి సమస్యలు వస్తాయనేది ఇక్కడ తెలుసుకుందాం. చల్లటి నీరు తాగడం వలన ఎలాంటి సమస్యలు వస్తాయి? వైద్యుల ప్రకారం, కొన్ని సందర్భాల్లో చల్లటి నీరు తాగడం వలన కొన్ని సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అయితే చల్లటి నీరు తాగడం వల్ల ఒక వ్యక్తి చనిపోవడం అనేది చాలా తక్కువ, అరుదైన సందర్భాల్లో జరుగుతుందని పేర్కొన్నారు. చల్లటి నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది, ఇది అల్పోష్ణస్థితి మరియు షాక్‌ను కలిగించే అవకాశం ఉంటుంది. అందుకే గుండె జబ్బులతో బాధపడే వ్యక్తులకు చల్లటి నీరు తీసుకోవడం మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే, చల్లటి నీరు తాగడం వలన కడుపులో అసౌకర్యం, వాంతులు లేదా జీర్ణశయ సంబంధిత సమస్యలు కూడా ఏర్పడతాయని వారు పేర్కొంటున్నారు.

ఇతర వైద్యులు కూడా గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీరు లేదా, కొద్దిగా చల్లటి నీరే తాగాలని సూచిస్తున్నారు. శారీరక శ్రమ చేసిన తరువాత చల్లటి నీరు తాగడం అనేది అత్యంత ప్రమాదకరమని, దానిని కచ్చితంగా మానేయాలని సూచిస్తున్నారు. చల్లటి నీరు తాగిన తర్వాత, మీకు అసౌకర్యం లేదా ఛాతిలో నొప్పి ఉన్నట్లు అనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## చికెన్ కందిపప్పు



మీరు ఇప్పటి వరకు ఎన్నో రకాల పప్పులు తిని ఉంటారు. అలాగే ఎన్నో రకాల చికెన్ వంటకాలు కూడా తిని ఉంటారు. చికెన్, పప్పు అంటే ఇష్టం ఉందని తెలుగు వాడు ఉండడంటే నమ్మశక్యం కాదు. కానీ మీరెప్పుడైనా చికెన్ పప్పు తిన్నారా? మన పూర్వీకులు గతంలో దీనిని ఎక్కువగా చేసుకుని తినేవారట. దీనిని చేసుకోవడం చాలా సులభం. రుచి మాత్రం మీరు ఊహించినదానికంటే అద్భుతంగా ఉంటుంది. ఈ చికెన్ పప్పును ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**చికెన్ పప్పు తయారీకి కావాల్సిన పదార్థాలు**

ఒక కప్పు కందిపప్పు అరకిలో చికెన్ అర టీస్పూన్ ఆవాలు అరటీస్పూన్ జీలకర్ర రెండు ఉల్లిపాయలు ఒక పెద్ద టమాటో 50%ఎశ్రీ% నూనె మూడు పచ్చిమిర్చి కరివేపాకు ఒక టీస్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ రెండు టీస్పూన్ల కారం రుచికి సరిపడా ఉప్పు అర టీస్పూన్ పసుపు ఒక టీస్పూన్ ధనియాల పొడి అర టీస్పూన్ జీలకర్ర పొడి పావు టీస్పూన్ గరం మసాలా కొత్తిమీర ఒక కప్పు నీరు చికెన్ పప్పు తయారీ విధానం ముందుగా ఒక పాన్ తీసుకొని అందులో 50%ఎశ్రీ% నూనె పోసుకోవాలి. ఆ తరువాత అందులో అర టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ ఆవాలు వేసుకోవాలి. అవి చిటపటా అవుతుండగా సన్నగా తురుముకున్న ఉల్లియాపాయ ముక్కలను వేసుకోవాలి. వాటితో పాటు చీల్చి పెట్టుకున్న మూడు పచ్చిమిర్చి, కొన్ని కరివేపాకులు వేసుకొని వాటిని బాగా వేయించుకోవాలి. ఆ తరువాత అందులో ఒక టీస్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని పచ్చి వాసన పోయేవరకు వేయించుకోవాలి. ఆ తరువాత అందులో అరకిలో చికెన్ వేసుకొని ఆ చికెన్ నీళు వదిలేసేంత వరకు కలుపుకోవాలి. చికెన్ కొంచెం ఉడికిన తరువాత సన్నగా కట్ చేసుకున్న టమాటోలు, రెండు టీస్పూన్ల కారం, రుచికి సరిపడా ఉప్పు, ఒక టీస్పూన్ ధనియాల పొడి, అర టీస్పూన్ జీలకర్ర పొడి, పావు టీస్పూన్ గరం మసాలా వేసుకోవాలి. ఆ తరువాత ఆ మసాలా మొత్తం చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకోవాలి. ఇలా కలుపుకున్న తరువాత చికెన్‌లోని నూనె పైకి తెర్లిన తరువాత అందులో ముందుగా ఉడకపెట్టుకున్న కందిపప్పు వేసుకోవాలి. అలాగే ఒక కప్పు నీరు కూడా వేసుకోవాలి. మొత్తం ఓసారి కలుపుకోవాలి. అనంతరం వాటిని ఒక పది నిమిషాల పాటు ఉడికించుకొని అందులో కొత్తిమీర చల్లుకుని దించుకుంటే ఎంతో రుచికరమైన టేస్టీ, టేస్టీ చికెన్ పప్పు సిద్ధమైనట్లే. దీని రుచి మాత్రం అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి తింటే జీవితంలో మళ్ళీ పప్పు జోలికి వెళ్ళరు.

## వాలంటైన్స్ డే స్పెషల్ రెసిపి.. రెడ్ వెల్వెట్ కప్ కేకు



ప్రపంచంలోని చాలా దేశాల్లో ఫిబ్రవరి 14ని వాలంటైన్స్ డేగా జరుపుకుంటారు. వాలంటైన్స్‌డే రోజున మీ ప్రియమైన వారికి ప్రత్యేకంగా ఏదైనా తినిపించాలనుకుంటే రెడ్ వెల్వెట్ కేక్ బెస్ట్ ఆప్షన్. రెడ్ వెల్వెట్ కప్‌కేక్ అనేది ఒక ప్రసిద్ధ డెజర్ట్,ఇది దాని ప్రత్యేకమైన ఎరుపు రంగు, రుచికి ప్రసిద్ధి చెందింది. తరచుగా వేడుకలు,ప్రత్యేక సందర్భాలలో తయారు చేయబడతాయి.రెడ్ వెల్వెట్ కప్‌కేక్‌లు రుచికరమైనవి మాత్రమే కాకుండా వాటిలో కొన్ని పోషక విలువలు కూడా ఉన్నాయి. వాలంటైన్స్ డే స్పెషల్‌గా ఎగ్‌లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకుని ఇంట్లోనే ఈజీగా ఎలా తయారు చేసుకోవచ్చో ఇక్కడ చూడండి.

ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు తయరీకి కావాల్సిన పదార్థాలు -పచ్చిపాలు- 120 -వెనిగర్- 1.5 టేబుల్ స్పూన్ -మైదా పిండి-160 గ్రాములు -కోకో పౌడర్-1 టేబుల్ స్పూన్ -బేకింగ్ సోడా-1/2 టేబుల్ స్పూన్ -బేకింగ్ పౌడర్-1/2 టేబుల్ స్పూన్ -రిఫైన్డ్ ఆయిల్-120 ఎంఎల్-పెరుగు-60 గ్రాములు -చక్కెర-150 గ్రాములు -రెడ్ జెల్ ఫుడ్ కలర్-1 టేబుల్ స్పూన్ -వెన్నిలా ఎక్స్ ట్రాక్ట్-1.5 టేబుల్ స్పూన్ -అన్ సాల్టెడ్ బటర్-115 గ్రాములు -పంచదార పౌడర్-240 గ్రాములు -క్రీమ్ చీజ్-225 గ్రాములు -వెన్నిలా ఎసెన్స్-కొంచెం -ఉప్పు-రుచికి తగినంత ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు తయరీ విధానం -ముందుగా పచ్చిపాలలో వెనిగర్ వేసి కలిపి 10 నిమిషాలు పక్కనపెట్టుకోండి. -తర్వాత ఒక బౌల్ మీద జాలి పెట్టి అందులో మైదా పిండి, కోకో పౌడర్, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా జల్లించి పక్కనపెట్టుకోవాలి. -తర్వాత మరో బౌల్ లో చిక్కనిపెరుగు, వెనిగర్ కలిపి ఉంచిన పాల మిశ్రమాన్ని, రిఫైన్డ్ ఆయిల్, చక్కెర, రెడ్ జెల్ ఫుడ్ కలర్, వెన్నిలా ఎక్స్ ట్రాక్ట్ వేసి కలపండి. చక్కెర పూర్తిగా కరిగేదాకా బీట్ చేయాలి. -ఇప్పుడు ముందుగా జల్లించి పక్కనపెట్టుకున్న పిండిని మూడు భాగాలుగా విభజించి అందులో ఒక భాగాన్ని ఇందులో వేసి బాగా కలపండి. -ఇప్పుడు కప్‌కేక్ లైనర్ ట్రే తీసుకొని 12 కప్ మఫిన్ టిన్ ను లైన్ చేయండి. -ఇప్పుడు కప్ కేకు లైనర్స్ లో రెడీ చేసిన పిండిని పూర్తిగా కాకుండా సగం సగం వరకు నింపండి. -తర్వాత ఓ టూత్ పిక్ తీసుకొని ఆ పిండిని కొంచెం కలబెట్టి తిప్పండి చాలు. -ఇప్పుడు ఓవెన్ లో ఈ ట్రేని ఉంచి 170 డిగ్రీల దగ్గర 20 నిమిషాల వరకు బేక్ చేసి తర్వాత బయటకు తీసి ఓ టూత్ పిక్ తో చెక్ చేయండి. పర్ఫెక్ట్ గా వస్తే ఈ ట్రేని బయటకు తీసి చల్లారనివ్వండి. -తర్వాత అన్ సాల్టెడ్ బటర్ లో పంచదార పొడి వేసి బాగా బీట్ చేసిన తర్వాత ఇందులోనే క్రీమ్ చీజ్ వేసి బీట్ చేయండి. ఇందులోనే కొంచెం వెన్నిలా ఎసెన్స్ కూడా వేసి బాగా బీట్ చేసి అరగంట పాటు దీన్ని ఫ్రిడ్జ్ లో పెట్టుకోండి.-తర్వాత చల్లారిన కప్ కేకుని ట్రే నుంచి బయటకు తీసి కేకు మీద ఫ్రిడ్జ్ లో ఉంచి మిశ్రమంతో మీకు నచ్చిన విధంగా డెకరేట్ చేసుకోండి. అంతే ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు రెడీ.

## చికెన్ రోస్ట్



మీకు నాన్ వెజ్ ఇష్టమైతే, చికెన్‌తో కొత్త వంటకాలను ప్రయత్నించడం ఇష్టం ఉంటే, ఈ అస్సామీ స్టైల్ రోస్టెడ్ చికెన్ రెసిపీ మీరు తప్పకుండా ట్రై చేయాలి. సాధారణ చికెన్ ఫ్రైతో పోలిస్తే ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. అలాగే చేసుకోవడం కూడా అత్యంత సులభం. కేవలం సాధారణమైన పద్దతిలో చేసుకునే ఈ వంట ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

రోస్టెడ్ చికెన్ రెసిపీకి కావాల్సిన పదార్థాలు చికెన్ – 500 గ్రాములు ఉప్పు – రుచికి సరిపడా పసుపు – 1స్పూను, కారం – 1 స్పూను, జీలకర్ర పొడి – 1 స్పూను, మిరియాల పొడి – 1 స్పూను, నిమ్మరసం – 3 స్పూను, నల్ల నువ్వులు –్వా కప్పు నూనె – 4 స్పూను, వెల్లుల్లి పేస్ట్ – 1 స్పూను, అల్లం పేస్ట్ – 2 స్పూను, ఉల్లిపాయ ముక్కలు – అరకప్పు

రోస్టెడ్ చికెన్ తయారీ విధానం ముందుగా చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి ఒక గిన్నెలో ఉంచాలి. అందులో ఉప్పు, పసుపు, కారం, జీలకర్ర పొడి, మిరియాల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని 20 నిమిషాలు మెరినేట్ చేయాలి. ఆ తరువాత, ఒక పాన్ వేడి చేసి అందులో నల్ల నువ్వులను వేసి 1 నిమిషం వేయించాలి. వేయించిన నువ్వులు చల్లార్చి, మిక్సీ జార్‌లో వేసి నూనె, వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు వేసి గ్రైండ్ చేసి పేస్ట్ గా చేసుకోవాలి. ఇప్పుడు ఈ పేస్టును పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మెరినేట్ చేసిన చికెన్ నుంచి అదనపు నీటిని తీసి, ఇంతకు ముందు చేసుకున్న పేస్ట్‌ను చికెన్‌లో బాగా కలపాలి. తర్వాత, మరో 30 నిమిషాలు మెరినేట్ చేయాలి. ఈ మధ్యలో, మీ మైక్రోవేవ్ ఓవెన్‌ను 180 డిగ్రీలకు ప్రీహీట్ చేయండి. ప్రీహీట్ చేసిన ఓవెన్‌లో ట్రేలో చికెన్ ముక్కలను పెట్టి 30 నిమిషాలు ఉడికించాలి. 30 నిమిషాలు ఉడికాక.. చికెన్‌ను ఓవెన్ నుంచి తీసి వెంటనే నెయ్యి లేదా వెన్నతో పూయండి. అంతే రుచికరమైన అస్సామీ రోస్టెడ్ చికెన్ రెడీ.

## చుక్క ఆయిల్ అక్కర్లేదు..ఈ మంగళూరు రెసిపి జీవితంలో ఒక్కసారైనా తిని తీరాల్సిందే



కరోనా తర్వాత నుంచి అందరిలోనూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ విపరీతంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో ఆయిల్ ఫుడ్ ని తగ్గించి ఆరోగ్యంగా ఉండే ఫుడ్ వైపు చాలామంది మొగ్గుచూపుతున్నారు. సాక్షాత్తూ మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఆయిల్ వాడకం తగ్గించాలని పిలుపునిచ్చారు. అయితే చుక్క ఆయిల్ లేకుండా చేసే రెసిపిలు చాలానే ఉన్నాయి. అలాంటి వాటిల్లో నీరు దోశ ఒకటి. మంగళూరులో నీరు దోసె చాలా ఫేమస్. కర్ణాటకలో ఏ మూలకు వెళ్లిన అక్కడి రెస్టారెంట్లలో మంగళూరు స్పెషల్ నీర్ దోశ దొరుకుతుంది. దీనిని మీ ఇంట్లో కూడా ఫర్ఫెక్ట్ గా చేసుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. మంగళూరు స్పెషల్ నీరు దోశ తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

నీరు దోశ తయారీకి కావాల్సిన పదార్థాలు -ఇడ్లీ బియ్యం లేదా రేషన్ బియ్యం -పచ్చి కొబ్బరి -ఉప్పు నీరు దోశ తయారీ విధానం -ముందుగా 1 కప్పు ఇడ్లీ బియ్యం లేదా రేషన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి నీళ్లలో వేసి కనీసం 6 గంటలు నానబెట్టండి. -తర్వాత నానిన బియ్యాన్ని కూడా రెండు సార్లు కడిగి తర్వాత దానిని మిక్సీ గిన్నెలో వేసి అందులోనే కొన్ని నీళ్లు, కొన్ని పచ్చి కొబ్బరిముక్కలు వేసి మెత్తటి పేస్ట్ లా చేసుకోవాలి.

– తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి అవసరమనుకుంటే ఇంకొంచెం నీళ్లు కూడా పోసి బాగా పలుచగా పిండి కలుపుకోవాలి. -ఇప్పుడు స్టవ్ మీద ధోశ పెనం పెట్టి ఉల్లిపాయతో రుద్ది రవ్వ దోశ ఎలా వేసుకుంటామో ఆ విధంగా వేసుకోండి. అంతే నారుోశ రెడీ. -ఈ నీరు దోశని చికెన్ లేదా మటన్ కుర్మాతో గానీ లేదా మీకు నచ్చిన చట్నీతో తింటే టేస్ట్ యమా రుచిగా ఉంటుంది.

# సినిమా న్యూస్



## అలియా భట్ కి ఘోర అవమానం.. ఫ్యాన్స్ ఫైర్!



కాలం మారుతున్న కొద్దీ అటు అభిమానులలోనే కాదు ఇటు సెలబ్రిటీలలో కూడా అభిరుచులు మారిపోతున్నాయి. ప్రాంతీయం గానే పరిమితం కాకుండా ఎల్లలు దాటుతూ..తమ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ ని మొదలుకొని బాలీవుడ్ వరకు ఎంతో మంది భామలు అంతర్జాతీయ వేదికలపై కనిపించి సందడి చేస్తున్నారు. ఇక్కడ భిన్న భిన్నమైన వస్త్రధారణ తో, జువెలరీతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. ఇంకొంత మంది గ్లామర్ తో కట్టిపడేసే ప్రయత్నం చేసినా.. అనుకోకుండా జరిగే తప్పిదాల వల్ల వారికి అవమానం జరుగుతోంది అనే కామెంట్లు కూడా సోషల్ మీడియా ద్వారా వ్యక్తమవుతున్నాయి. అందులో భాగంగానే బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బార్బీ గర్ల్ గా గుర్తింపు తెచ్చుకున్న అలియా భట్ కి అంతర్జాతీయ వేదికపై అవమానం జరగడాన్ని చూసి అభిమానులు తట్టుకోలేకపోతున్నారు. అంతటి గొప్ప నటిని పట్టించుకోకపోవడం ఏంటి అంటూ పెదవి విరుస్తున్నారు. అసలు విషయంలోకి వెళితే.. ఇటీవల ఫ్రాన్స్ లో 79వ కేన్స్ ఫిలిం ఫెస్టివల్ ఘనంగా జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫ్యాషన్ ప్రియులు ఈ రెడ్ కార్పెట్ పై నడిచి అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే వివిధ దేశాలకు చెందిన ప్రముఖులతోపాటు ఇండియాకి చెందిన పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఈ రెడ్ కార్పెట్ పై నడుస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే బాలీవుడ్ నుండి అక్కడికి వెళ్లిన అలియా భట్ తన అంద చందాలతో అక్కడివారిని కట్టిపడేసే ప్రయత్నం చేసింది. అందులో భాగంగానే.. బ్రాండ్ ప్రమోషన్స్ లో భాగంగా లేత గులాబీ రంగు గౌనులో కనిపించి.. అందరిని ఆకట్టుకుంది. తమారా రాల్ఫ్ రూపొందించిన.. బస్టియర్ నెక్ లైన్ కలిగిన డ్రెస్ ధరించి మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా షోల్డర్ లెస్ గౌనులో.. శరీర ఆకృతికి సరితూగేలా ధరించిన ఈ డ్రెస్సు అందరిని ఆకట్టుకుంది. ముఖ్యంగా దీనికి కాంబినేషన్లో దుపట్టాను ఆమె చేతులపై పట్టుకొని ఆ రూపానికి భారతీయ కలను జోడించింది. ఇక నెక్ ను బోసిగా ఉంచకుండా తన గౌనుకి కాంబినేషన్లో లేత గులాబీ రంగు రాళ్లు పొదిగిన నెక్ పీస్ ధరించి మరింత హుందాగా కనిపించింది.



## లీగల్ డ్రామా కాదు.. క్లాస్ డివైడ్‌పై వార్.. వైరలవుతున్న సిస్టమ్ ట్రైలర్


బాలీవుడ్‌లో కోర్ట్‌రూమ్ డ్రామాలకు ఎప్పుడూ ప్రత్యేకమైన ఆదరణ ఉంటుంది. కానీ ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సిస్టమ్ వెబ్ సిరీస్ మాత్రం సాధారణ లీగల్ డ్రామా కాదనే అభిప్రాయం ట్రైలర్ రిలీజైన వెంటనే బలపడింది. ఈ ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది. డైరెక్టర్ అశ్వినీ అయ్యర్ తివారీ ఈ సిరీస్‌ను కేవలం కోర్ట్ కేసుల చుట్టూ కాకుండా, సమాజంలో ఉన్న వర్గ వివక్ష, అధికారం, అవకాశాల అసమానతలపై నిర్మించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ఇందులో సోనాక్షి సిన్హా, నేహా రాజ్‌వంశ్ అనే పాత్ర పోషిస్తుండగా, కథకు ఆమె ప్రధాన కేంద్రంగా కనిపిస్తోంది. ప్రముఖ లీగల్ ఫర్మ్‌కు చెందిన ఆమె, సంస్థలో భాగస్వామ్య హోదా పొందడానికి వరుసగా పది కేసులు గెలవాలనే టార్గెట్ తో ముందుకెళ్తూ ఉంటుంది. అయితే తన విజయాల కోసం ఆమె తీసుకున్న కీలక నిర్ణయం కథను పూర్తిగా కొత్త మలుపులోకి తీసుకెళ్తుంది. అదే జ్యోతిక పోషిస్తున్న సారికా రావత్ పాత్రను టీమ్‌లోకి తీసుకోవడం. మధ్యతరగతి నేపథ్యం నుంచి వచ్చిన కోర్ట్ స్టెనోగ్రాఫర్‌గా సారికా కనిపించినా, ట్రైలర్‌లో ఆమె పాత్రలో దాగి ఉన్న వ్యక్తిగత ఉద్దేశాలు కథను మరింత తీవ్రంగా మార్చనున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేకంగా నేహా- సారికా మధ్య ఏర్పడే అసౌకర్యకరమైన బంధమే ఈ సిరీస్ అసలు బలం అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకరు అధికారం, సంపద, ప్రివిలేజ్‌కు ప్రతీకగా కనిపిస్తే, మరొకరు కష్టాల్లో పెరిగిన సాధారణ మహిళగా నిలుస్తారు. కానీ కేసు ముందుకు సాగేకొద్దీ వారి మధ్య ఉన్న వృత్తిపరమైన సంబంధం వ్యక్తిగత సంఘర్షణగా మారిపోతుందనే అంశాన్ని ట్రైలర్ బాగా హైలైట్ చేసింది. ముఖ్యంగా సారికా, నేహా తండ్రి రవి రాజ్‌వంశ్‌కు ఎదురు నిలబడే సన్నివేశాలు కథలో ఎమోషనల్ డెప్త్ ను పెంచనున్నాయి. ఈ పాత్రలో అశుతోష్ గోవారికర్ కనిపించడం మరో ఆసక్తికర అంశంగా మారింది. డబ్బు, ఇన్‌ఫ్లుయెన్స్, అధికారాల మధ్య సామాన్యుడి గొంతు ఎలా మాయమవుతుందనే సామాజిక వాస్తవాన్ని ఈ సిరీస్ కోర్ట్‌రూమ్ నేపథ్యంతో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇది కేవలం లీగల్ థ్రిల్లర్ గా కాకుండా, భారతీయ సమాజంలో ఉన్న క్లాస్ డివైడ్‌పై ప్రశ్నలు లేవనెత్తే డ్రామాగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. బవేజా స్టూడియోస్ ఈ సిరీస్‌కు హర్మన్ బవేజా, అరుణ్ సుకుమార్, అశ్విని అయ్యర్ తివారి, తస్నీమ్ లోఖండ్వాలా, అక్షత్ ఘిల్డియాల్ కలిసి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దహాడ్ తర్వాత మరోసారి గంభీరమైన పాత్రలో సోనాక్షి సిన్హా ఇందులో కనిపించనున్నారు. హిందీ కంటెంట్‌లో జ్యోతికకు కూడా ప్రాధాన్యత పెరుగుతుందని ఈ సిరీస్ నిరూపిస్తోంది. మొత్తం మీద ట్రైలర్ చూస్తే సిస్టమ్ కోర్ట్‌రూమ్‌లో న్యాయం కోసం జరిగే పోరాటం మాత్రమే కాదు, సమాజంలో నిజం ఎంత బలహీనంగా మారుతుందనే అంశాన్ని గట్టిగా ప్రశ్నించే సిరీస్‌గా నిలిచే సూచనలు కనిపిస్తున్నాయి.

## టబు సింగిల్ గా ఉండటానికి కారణం వాళ్లేనా?



వెర్సటైల్ నటి టబు - అజయ్ దేవగన్ మధ్య ఉన్న స్నేహం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరు కలిసి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. అయితే 50 ఏళ్లు దాటినా టబు ఇంకా పెళ్లి చేసుకోకుండా సింగిల్‌గా ఉండటంపై బాలీవుడ్ సహా టాలీవుడ్ మీడియాలో తరచూ చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన టబు తాను ఇంకా పెళ్లి చేసుకోకపోవడానికి అజయ్ దేవగనే ప్రధాన కారణమని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టబు - అజయ్ దేవగన్ చిన్నప్పటి నుండే స్నేహితులు. అజయ్, టబు కజిన్ అయిన సమీర్ ఆర్యకు పక్కింటి అబ్బాయి ప్రాణస్నేహితుడు. టబు ఎదుగుతున్న క్రమంలో అజయ్ .. సమీర్ ఇద్దరూ ఆమెపై నిరంతరం నిఘా ఉంచేవారట. ఎవరైనా అబ్బాయి టబుతో మాట్లాడటానికి ప్రయత్నిస్తే ఇద్దరూ కలిసి వారిని బెదిరించడం ..కొట్టడానికి వెళ్లడం చేసేవారని టబు గుర్తు చేసుకున్నారు. ఆ భయం వల్లే తన దగ్గరకు ఎవరూ రాలేదని అందుకే తాను ఇంకా సింగిల్‌గా ఉండిపోయానని చమత్కరించారు. -అజయ్ - సమీర్ అప్పట్లో పెద్ద రౌడీల్లా ఉండేవారు. నేను ఎవరితోనైనా మాట్లాడుతుంటే చూసి ఊరుకునేవారు కాదు. అజయ్ చేసిన పనికి ఆయన ఇప్పుడు తప్పకుండా పశ్చాత్తాపపడాలి- అని టబు నవ్వే సారు. తాను పెళ్లి చేసుకోకపోవడానికి అజయ్‌ను బాధ్యుడిని చేస్తూనే ఓ సందర్భంలో -నాకో మంచి సంబంధం చూసి పెళ్లి చేయమని అజయ్‌నే అడిగాను- అని వెల్లడించారు. ఇద్దరి మధ్య ఉన్న విడదీయలేని అనుబంధం ఈ వ్యాఖ్యల తో మరోసారి స్పష్టమవుతోంది. సినిమా ఇండస్ట్రీలో నటీనటుల మధ్య సంబంధాలు ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పడం కష్టం. కానీ టబు అజయ్ మాత్రం 25 ఏళ్లుగా ఒకే రకమైన సాన్నిహిత్యాన్ని కొనసాగిస్తున్నారు. -విజయ్‌పథ్- నుండి ప్రారంభమైన ఇద్దరి ప్రయాణం -దృశ్యం-, -గోల్‌మాల్ అగైన్-, -భోలా- వంటి చిత్రాల వరకు విజయవంతంగా సాగుతోంది. తెరపై వీరి కెమిస్ట్రీ ఎంత బాగుంటుందో? వ్యక్తిగత జీవితంలోనూ ఒకరిపై ఒకరికి అంతటి గౌరవం , రక్షణ భావం ఉందని టబు అనేక సందర్భాల్లో రివీల్ చేసారు. అజయ్ దేవగణ్ గురించి మరిన్ని విషయాలు చెప్పారు. -నేను ఇండస్ట్రీలో ఎవరినైనా గుడ్డిగా నమ్మగలను అంటే అది అజయ్‌నే. ఆయన నా పట్ల ఎంతో కేరింగ్‌గా ఉంటారు. షూటింగ్ సెట్స్‌లో అజయ్ ఉంటే నాకు చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది- అని అన్నారు. పెళ్లి గురించి ఎన్ని ప్రశ్నలు ఎదురైనా? తన స్నేహితులతో గడిపే సమయమే తనకు అత్యంత సంతోషాన్నిస్తుందని నమ్ముతారు. అజయ్ సరదాగా చేసిన ఆ బెదిరింపులు తన జీవితాన్ని ఇలా మలుపు తిప్పాయని ఆమె సరదాగా గుర్తు చేసుకుంటారు.

## అథ్లెట్ల కలలకు రెక్కలు తొడిగిన ప్రభాస్!



పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ వెండితెరపైనే కాదు. నిజ జీవితంలోనూ విశాల హృదయాన్ని చాటుకుంటున్నారు. -బాహుబలి- సినిమా కోసం డార్లింగ్ ఎంతగా కష్టపడ్డారో తెలిసిందే. ఆ సినిమా సాధించిన ఘన విజయం అందరికీ విధితమే. అయితే ఆ సినిమా చిత్రీకరణ ముగిసిన తర్వాత ప్రభాస్ చేసిన గొప్ప కార్యం ఇప్పుడు సోషల్ మీడియాలో మరోసారి చర్చనీయాంశమైంది. క్రీడల పట్ల మక్కువ ఉండి సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్న యువ అథ్లెట్లకు ప్రభాస్ అండగా నిలిచారు. -బాహుబలి- సినిమాలో శివుడు , అమరేంద్ర బాహుబలి పాత్రల కోసం ప్రభాస్ తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకోవాల్సి వచ్చింది. ఇందుకోసం ఆయన లక్షల రూపాయల ఖర్చుతో అత్యున్నత ప్రమాణాలు కలిగిన జిమ్ పరికరాలను ప్రత్యేకంగా విదేశాల నుండి తెప్పించుకున్నారు. సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత ఆ ఖరీదైన పరికరాలను తన వద్దే ఉంచుకోకుండా? క్రీడల్లో రాణించాలనుకునే వర్ధమాన అథ్లెట్ల కోసం వాటిని విరాళంగా ఇచ్చి ప్రభాస్ తన గొప్పతనాన్ని చాటుకున్నారు. ప్రభాస్ విరాళంగా ఇచ్చిన ఈ పరికరాలు ప్రస్తుతం అనేకమంది యువ క్రీడాకారుల శిక్షణకు ఉపయోగపడుతున్నాయి. ఖరీదైన జిమ్‌లకు వెళ్లి శిక్షణ పొందే ఆర్థిక స్తోమత లేని అథ్లెట్లకు, ప్రభాస్ అందించిన అంతర్జాతీయ స్థాయి పరికరాలు ఒక వరంగా మారాయి. తన వ్యక్తిగత అవసరాల కోసం కొనుగోలు చేసిన వస్తువులను సమాజ హితం కోసం మళ్లించడం ద్వారా ప్రభాస్ నిజమైన మ్యాన్ ఆఫ్ ది పీపుల్ అని అనిపించుకున్నారు. సాధారణంగా సెలబ్రిటీలు వాడిన వస్తువులను వేలం వేయడం లేదా భద్రపరుచుకోవడం చూస్తుంటాం. కానీ ప్రభాస్ మాత్రం అవి మరొకరి భవిష్యత్తుకు ఉపయోగ పడాలని ఆకాంక్షించారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma